క్లుప్తంగా

నేడు హనుమాన్ చాలీసా పారాయణం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్‌లోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం 9గంటలకు మార్వాడి మిత్ర మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ పఠనం, భజన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ నిర్వాహకులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ట్రాఫిక్ ఏసీపీకి శుభాకాంక్షలు



ఏసీపీకి మొక్కను బహూకరిస్తున్న ఎరుకల సంఘం నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌ను సోమవారం తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం అధ్యక్షుడు, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుతాడి రాములు ఆయనను శాలువాతో సత్కరించి మొక్కను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు రవికుమార్, శ్రీరాం ఆనంద్, గోపాల్, నాగులు, నారాయణ, సత్యనారాయణ, విశ్వనాథ్‌లు ఉన్నారు.

ఉద్యోగ విరమణ



మూసాపేట: కూకట్‌పల్లి డిపోలో కంట్రోలర్ జీవీరెడ్డి, డ్రైవర్ కేఎస్ రెడ్డి, ఎన్ఎస్‌రెడ్డిలు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డీఎం ఇస్సాక్ అహ్మదద్ వారిని శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సరితదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి దీపాల సమస్య పరిష్కరించాలి



అధికారికి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ మహేందర్

మూసాపేట: జీహెచ్ఎంసీ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎలక్ట్రికల్ అధికారిని సోమవారం మూసాపేట కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4నెలలుగా ఎన్నో వీధి దీపాలు వెలగడం లేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులు రెచ్చిపోయే అవకాశం ఉందన్నారు. అందుకే వీధి దీపాలకు మరమ్మతులు చేసి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు.

శ్రీనివాస్ రాయప్రోల్ పురస్కారాలకు ఆహ్వానం

రాయదుర్గం: శ్రీనివాస రాయప్రోల్ కవితా పురస్కారానికి రాయప్రోల్ లిటరరీ ట్రస్ట్ దరఖాస్తులను కోరుతోంది. ఆంగ్లంలో కవిత్వం రాస్తున్న వారు (20-40)ఏళ్ల మధ్య వయస్సు గల భారతీయ పౌరుల నుంచి ఎంట్రీలను కోరుతున్నారు. ఈ పురస్కారాన్ని శ్రీనివాస్ రాయప్రోల్ లిటరరీ ట్రస్ట్ ,హెచ్‌సీయూ ఆంగ్ల విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.అక్టోబర్‌లో జరిగే సాహిత్య కార్యక్రమంలో ఈ పురస్కారం కింద రూ.15వేల నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందించబడుతుంది. ఎంట్రీలు పంపేవారు మూడు వేర్వేరు ప్రచురించని కవితలు పీడీఎఫ్ చేసి పంపాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ కాపీలు పంపాలి. ఎంట్రీలను ఈ మెయిల్ ద్వారా సెప్టెంబర్ 3వ తేదీ లోగా పంపాలి. rayaprolutrust@gmail.com లేదా http://www.sri nivasrayaprol.in/ పంపాల్సి ఉంటుంది.

సకాలంలో పీఎఫ్ సేవలు

పటాన్‌చెరు: ఉద్యోగుల పింఛను పథకం-1905 ద్వారా ప్రయాస్ కార్యక్రమాలు ప్రతీ నెలా నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ భవిష్యనిధి అసిస్టెంట్ కమిషనర్ లు పీ.వీ.రావు, ఆర్. శ్రీదేవిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....జూలై నెలలో 41 మందికి పింఛన్లు మంజూరు చేయగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో 14 మందికి మంజూరు పత్రాలను అందజేశామని తెలిపారు. చందాదారులకు చేరువయ్యేలా డిజిటల్ విధానాల ద్వారా సకాలంలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఎఫ్ అకౌంట్స్ అధికారి బబుల్‌నాథ్ నాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఎన్ని నిధులైనా వెచ్చిస్తా...

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- నాడు అభివృద్ధికి ఆమడ దూరంలో అల్లాపూర్ డివిజన్
- నేడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని వ్యాఖ్య



ఆర్‌కె సొసైటీలో షటిల్ కోర్టును ప్రారంభించి షటిల్ ఆడుతున ఎమ్మెల్యే



సఫ్దార్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నాయకులు

మోతీనగర్: కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే అభివృద్ధికి ఆదర్శ డివిజన్ అల్లాపూర్ డివిజన్ అని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలో అల్లాపూర్ డివిజన్‌లో 3 కోట్ల 18 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా డా. ఏపీజే అబ్దుల్ కలాం పేరిట నిర్మించిన షటిల్ కోర్టు, పార్కును స్థానిక కార్పొరేటర్ సబిహాబేగంతో కలిసి ప్రారంభించారు. కాసేపు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం షటిల్ ఆడి కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

◆ అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అల్లాపూర్ నేడు అభివృద్ధికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 100 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంక్, ఫ్లై ఓవర్‌ల వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత 60 సంవత్సరాల నుంచి నోచుకోని నాలా నిర్మాణ పనులు తన హయాంలో పూర్తి చేస్తున్నానని తెలిపారు.

◆ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో అభివృద్ధి చేయకపోవటంతో పాటు ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేయటం తగదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం విద్యుత్, స్వచ్ఛమైన తాగునీరు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, ఒంటరి, వితంతు, దివ్యాంగులకు ఫించన్లు పెంచి ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు.

◆ ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఎక్కడా కూడా ఇటువంటి పథకాలు అమలు చేయటం లేదని విమర్శించారు. మణిపూర్ సంఘటన దురదృష్టకరమని దానిని సైతం రాజకీయం చేయటం సిగ్గు చేటన్నారు. త్వరలో వివేకానందనగర్ నుంచి సఫ్దార్‌నగర్ వరకు, అదే విధంగా మూసాపేట డివిజన్ పాండు రంగానగర్ నుంచి భరత్‌నగర్ అండర్ పాస్ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయించి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

◆ ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందని చెప్పడానికి తాము చేసిన అభివృద్ధే నిదర్శనమన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఎక్కడా కూడా ప్రాణ నష్టం జరగలేదని, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల అప్రమత్తతే కారణమన్నారు.

◆ కార్పొరేటర్ సబిహా బేగం మాట్లాడుతూ తాము డివిజన్‌లో ఎమ్మెల్యే సహాయంతో అల్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని, చేసిన అభివృద్ధి పనులే శాశ్వతమన్నారు.

◆ ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ రంజిత్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, నాయకులు లింగాల ఐలయ్య, వీరారెడ్డి, రోణంకి జగన్నాథం, నర్సింహ, అనంతయ్య, నాగుల సత్యం గంగపుత్ర, మహమ్మద్ జాహెద్ షరీఫ్ బాబా, మహమ్మద్ అబ్దుల్ హమీద్, మహమ్మద్ అబ్దుల్ రహీం, సుభాన్‌లతో పాటు వివిధ కాలనీలో సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీ సేవలపై ఎమ్మెల్యే ఆరా



మూసాపేటలోని యూపీహెచ్‌సీని సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

కూకట్‌పల్లి: మూసాపేటలోని యూపీహెచ్‌సీని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం సందర్శించి వైద్య సేవలు, సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల వల్ల అనే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అదే విధంగా కళ్లకలక ఎక్కువ అవుతున్న నేపథ్యంలో దానికి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేయాలన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. చందర్, డా. మౌనిక, కార్పొరేటర్ సబిహా బేగం, వైద్య సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కోసం పోరాడుదాం



సాక్షి, మేడ్చల్ జిల్లా: సెప్టెంబర్ 2004 నుంచి నియమించబడిన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రాజేందర్ మార్గదర్శకాలతో మేడ్చల్ జిల్లాలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు బి.రవిప్రకాష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో టీఎన్‌జీవోస్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఆఫీస్‌బేరర్లు, వివిధ యూనిట్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు వేతనం రూ.15 వేల నుంచి రూ.28,719 పెంచాలని రవిప్రకాష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు నెల వేతనం రూ.28,719 పెంచి, మేడ్చల్ జిల్లాలోనే పెంచకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పోస్టులను ఔట్ సోర్సింగ్ కార్యదర్శులతో భర్తీ చేయాలని ఆయన కోరారు. టీఎన్‌జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భరత్‌కుమార్‌ను నియమించినట్లు ఆయన ప్రకటించారు. సమావేశంలో టీఎన్‌జీవోస్ నాయకులు ఈశ్వర్, శశికాంత్, రవిచంద్ర, పద్మ, రజిని, శ్రీచంద్, జేమ్స్, దాస్, గిరికాంత్, శ్రీనివాస్, రాంచంద్రం, అరుణ, భాస్కర్‌గౌడ్, రాంరెడ్డి, అనిత, సతీష్, సత్యం, ప్రకాష్, శ్రీకాంత్ డేనియల్, నిర్మలాకుమారి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై శ్రద్ధ కనబర్చాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన ప్రజల నుంచి వచ్చిన 63 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు వేదికగా ఉన్న ప్రజావాణి కార్యక్రమంపై సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్‌లో ఎలాంటి దరఖాస్తులను ఉంచకూడదని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజావాణిలో లాఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మొక్కలు నాటుతున్న లయన్ అన్నెం కోటిరెడ్డి

మోతీనగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ శాఖ ప్రతినిధి లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మోతీనగర్ చౌరస్తాతో పాటు ప్రధాన వీధుల్లో మొక్కలు నాటి, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలతో దినచర్య ప్రారంభించాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, మొక్కలు నాటడం, అన్నదాన కార్యక్రమాలు వంటివి తరచూ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ప్రసాద్, బ్రహ్మానంద రెడ్డి, రమణారెడ్డి, కేహెచ్ఎస్ శర్మ, తిరుపతిరెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు



కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న జెడ్‌సీ మమత

కూకట్‌పల్లి: ఇటీవల వర్షాలతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. సోమవారం రోడ్డుపై ఏర్పడిన గుంతలకు జీహెచ్ఎంసీ మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ప్యాచ్ వర్కు పనులు చేపట్టింది. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత సోమవారం కేపీహెచ్‌బీకాలనీలోని టెంపుల్ బస్‌స్టాప్ వద్ద జరుగుతున్న ప్యాచ్‌వర్కు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో రోడ్డు కొంతమేర గుంతలు ఏర్పడి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. ఎక్కడైతే రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయో అక్కడ త్వరగా ప్యాచ్ వర్కు పనులు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

బస్తీ, కాలనీల్లో సమస్యలపై సమీక్ష



బస్తీ అధ్యక్షులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నివాసంలో కాలనీల అసోసియేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో పాదయాత్ర చేయనున్న సందర్భంగా బస్తీ అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, ప్రభాకరరావు, నారాయణ యాదవ్, విశ్వనాథ్‌రాజు, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో విద్యార్థి సంఘాల నిరసన

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సోమవారం విద్యార్థులు నిరసన తెలిపారు. హెచ్‌సీయూలోని పరిపాలనా భవనం ముందు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. డిమాండ్లకు రాతపూర్వక హామీ ఇచ్చే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్, బీఎస్ఎఫ్, టీఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, ఫ్రెటర్నిటీ, ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఏ విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ముఖ్యంగా పీహెచ్‌డీ రద్దును వెంటనే ఆపాలని, హెచ్‌సీయూలోని బహుజన విద్యార్థులలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ డ్రాపౌట్‌లను ఆపడంతో బాటు రద్దు చేసిన అడ్మిషన్లను వెంటనే పునరుద్ధరించాలని, ఇతర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యాసేవ, ప్రకృతిసేవ

రాయదుర్గం: వాసవీ క్లబ్ మణికొండ ఆధ్వర్యంలో సోమవారం విద్యాసేవ, ప్రకృతి సేవా కార్యక్రమాలను గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజాగూడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు.సభ్యుడు యశ్వంత్ సహకారంతో నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో అందరూ కలిసి మొక్కలు నాటారు. క్లబ్ అధ్యక్షులు కలగర్ల నిరీషా, కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి రామ్‌సురేష్, కోఆర్డినేటర్ ఈశ్వర్‌ప్రసాద్, హెచ్ఎం పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

హఫీజ్‌పేట్: తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మీయ బంధువు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం చందానగర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కల్యాణ మండపంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 320 మంది లబ్ధిదారులకు రూ.3,20,37,120ల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్లతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఏ లోటు రాకుండా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. శేరిలింగంపల్లి డిప్యూటీటీ తహసీల్దార్ శంకర్, ఆర్ఐ శీనయ్య, కార్పొరేటర్లు మంజుల, నాగేందర్‌యాదవ్, శ్రీకాంత్, పూజితగౌడ్, జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతాం



డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ఛత్రపతి శివాజీ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో గతంలో చిన్న డ్రైనేజీ లైన్ ఉండేదన్నారు. జనాభా పెరిగటంతో అది సరిపోక పొంగుతూ ఉందన్నారు. సమస్య పరిష్కరించే నిమిత్తం పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించామన్నారు. అదే విధంగా సీసీ రోడ్డు కూడా మంజూరయ్యిందని త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, నాయకులు అంజయ్య యాదవ్, రమేష్, కోటేశ్వరరావు, పోశెట్టిగౌడ్, సాయిగౌడ్, సాంబయ్య, సత్యనారాయణ, జంగయ్య, సూపర్‌వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాలు వెనక్కు తీసుకోవాలి

ఆల్విన్‌కాలనీ: ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌కి స్వచ్ఛంద సంస్థలు, పార్టీ నాయకులు, విద్యా సంఘాలు స్కూళ్లలో నో ఎంట్రీ అనటం హేయమైన చర్య అని విద్యార్థి సంఘం నాయకుడు చిరుమర్తి రాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాలను స్కూళ్లకు రాకుండా నిషేధించడం అప్రజాస్వామికమని అన్నారు. స్కూల్‌లో ఉండే సమస్యలు వెలుగులోకి వస్తాయని ప్రభుత్వం భయపడుతోందన్నారు. విద్యార్థి సంఘాల ఉద్యమాల ద్వారా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలపై నిర్బంధం ఇదెక్కడి రాచరిక ప్రభుత్వమో అర్థం కావడం లేదన్నారు. విద్యార్థుల సమస్యలు వినే హక్కు సంఘాలకు లేదా అని ఆయన ప్రశ్నించారు. విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని, లేకపోతే విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

మ్యాన్‌హోల్ సమస్యలను పరిష్కరించండి



కేపీహెచ్‌బీకాలనీలో మాన్‌హోల్ సమస్యను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీ ఎంఐజీ 865 నుంచి 885 వరకు డ్రైనేజీ లీకవుతోంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు సోమవారం వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతానికి వెళ్లి సమస్యను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాన్‌హోల్స్ నుంచి చెత్తాచెదారం తొలగింపచేయించారు. వర్షాకాలం దృష్ట్యా మాన్‌హోల్స్ ద్వారా సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, రఘునందర్, అమరప్రభు, పీవీ రావు, శ్రీనివాస్‌రావు, సుధీర్, డీఎస్‌టీ ప్రసాద్, అరుణ, ప్రవీణ్, వర్కు ఇన్‌స్పెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజల వద్దకు మన ఎమ్మెల్యే

- డివిజన్లలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర
- సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి
- పాదయాత్రలో అన్ని విభాగాల అధికారులు



ఎమ్మెల్యే చేస్తున్న పాదయాత్రలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆహ్వాన పత్రాలను అందజేస్తున్న డివిజన్ ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ప్రజల వద్దకే మన ఎమ్మెల్యే కార్యక్రమంలో మంగళవారం నుంచి 54 రోజుల డివిజన్లలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర ప్రారంభంకానుంది. నేరుగా ప్రజలను కలసి వారు ఆయన దృష్టికి తెచ్చే ప్రతి సమస్యను పాదయాత్రలో పాల్గొంటున్న వివిధ విభాగాల అధికారులతో చర్చించి పరిష్కారిస్తారని తెలిపారు. ఈ పాదయాత్రలో భాగంగా సోమవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని కాలనీలు, బస్తీల ప్రజలు ఎమ్మెల్యే చేస్తున్న పాదయాత్రలో భాగస్వాములు కావాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 9 డివిజన్లు ఒక్కొక్క డివిజన్‌లో 5రోజుల పాటు ఉదయం సాయంత్రం 8గంటల పాటు పాదయాత్ర కొనసాతుంది. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 7.30 గంటల వరకు కొనసాగే ఈ పాదయాత్రలో ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి అవుతారు.

డివిజన్ల వారీగా పాదయాత్ర వివరాలు...

- ◆ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఆగస్టు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు
- ◆ బాలానగర్ డివిజన్‌లో 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు
- ◆ ఫతేనగర్ డివిజన్‌లో 12 నుంచి 17 వరకు
- ◆ బేగంపేట డివిజన్‌లో 18 నుంచి 22 వరకు/
- ◆ మూసాపేట డివిజన్‌లో 23 నుంచి 28 వరకు
- ◆ అల్లాపూర్ డివిజన్‌లో 29 నుంచి సెప్టెంబర్ 2వ వరకు
- ◆ కూకట్‌పల్లి డివిజన్‌లో సెప్టెంబర్ 4 – 9 వరకు
- ◆ బాలాజీనగర్ డివిజన్‌లో సెప్టెంబర్ 11 నుంచి 15 వరకు
- ◆ కేపీహెచ్‌బీకాలనీ డివిజన్‌లో సెప్టెంబర్ 16 నుంచి 23 వరకు ఈ పాదయాత్ర కొనసాగనుంది. పండగలు, సెలవు రోజుల్లో పాదయాత్రకు సెలవు ఉండేలా తగిన ఏర్పాట్లు చేశారు.



సెంటిమెంట్ డివిజన్ నుంచే పాదయాత్ర షురూ..

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కలిసొచ్చే ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ నుంచి ఈ ప్రాదయాత్రలను అట్టహాసంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. మంగళవారం మొదటి రోజు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని స్వర్ణధామనగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుంచి ఈపాదయాత్రను కొనసాగించనున్నారు. 5రోజుల పాటు డివిజన్‌లో పాదయాత్ర కొనసాగనుంది.